# ధమ్మపదం కథలు



సంక్షిప్త స్వేచ్ఛానువాదం

**బోధచైతన్య**

# ధమ్మపదం కథలు

సంక్షిప్త స్వేచ్ఛానువాదం:

**బోధచైతన్య**

ప్రచురణ:

**ధర్మదీపం ఫౌండేషన్**

హైదరాబాద్ స్టడీసర్కిల్

1-2-365/25/సి, ఇందిరాపార్క్ క్రాస్‌రోడ్స్,

దోమల్‌గూడ, హైదరాబాద్-500 029.

ఫోన్:040-27635654.

# Dhammapadam Kathalu

Translated by : Bodha Chaitanya

# ధమ్మపదం కథలు

అనువాదం : **బోధచైతన్య**

© ధర్మదీపం ఫౌండేషన్

మొదటి ముద్రణ : 2556వ బుద్ధజయంతి

ప్రచురణ సంఖ్య : 16

ప్రతులు : 1000

వెల : ₹ 150/-

*ప్రతుల కొరకు:*

**ఆర్ట్స్ & లెటర్స్**

ఫోన్ : 040-27635654

డి.టి.పి.

**శ్రీమారుతీ గ్రాఫిక్స్**

సెల్: 9949298724

*ముద్రణ:*

**కళాజ్యోతి ప్రాసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

1-1-60/5, ఆర్టీసీ క్రాస్‌రోడ్స్

ముషీరాబాద్, హైదరాబాద్-500 020

ఫోన్ : 040-27645536

# ధమ్మపదం కథలు

శ్రీ చెన్నూరు సిద్ధార్థ రెడ్డి
(1977 - 1984)
గారి పుణ్యానుమోదనకై
ఈ పుస్తకం ప్రచురింపబడినది.

నమో తస్స భగవతో అరహతో సమ్మాసంబుద్ధస్స

# అనువాదకుని మాట

ధమ్మపదం అంటే బుద్ధభగవానుని బోధనలు అని అర్థం చేసుకోవాలి. పదానికి ప్రాచీనకాలంలో వాక్యం అనే అర్థం ఉండేది. అర్థపరిసమాప్తిని కలిగించే శబ్దసముదాయానికి వాక్యం అని పేరు. ఇప్పటి పదాన్ని (word) ఆ దినాల్లో నామ అనేవారు. అక్షరాలను వ్యంజనములు అనేవారు. ధమ్మపదంలో 423 గాథలు (verses) ఉన్నాయి. పూర్వకాలంలో గాథకు కూడా వాక్యం అనియే అర్థం ఉండేది.

నలభైఐదేండ్ల సుదీర్ఘ ధర్మచక్ర ప్రవర్తన కాలంలో భగవానుడు ఆయా స్థలాల్లో ఆయా సందర్భాల్లో ఆయా సమయాల్లో ఆయా వ్యక్తులకు బోధించిన బోధనల సంకలనమే ఈ ధమ్మపదం. చెల్లాచెదరుగా ఉండినట్టి ఈ బోధనలను సేకరించి వాటికి గాథారూపం (verse form) ఇచ్చి ఆ గాథలను 26 వర్గాలుగా విభజించి గ్రంథంగా కూర్చడం జరిగింది. ప్రథమ సంగీతిలో పాల్గొన్న అర్హతులు ఎవరో ఈ మహత్తర కార్యాన్ని సాధించినారు. ప్రథమ సంగీతికారులు ఆ గ్రంథాన్ని బుద్ధవచనంగా ఆమోదించి ఖుద్దకనికాయంలో (minor collections) చేర్చినారు.

వెయ్యేండ్ల తరువాత భదంత బుద్ధఘోషాచార్యులవారు ధమ్మపదానికి సుదీర్ఘమైన అట్ఠకథను (commentary) వ్రాసినారు. ధమ్మపద గాథలకు సంబంధించిన సందర్భాలు (occasions) మూడువందలకు పైగా విశదీకరించడమే ఈ అట్ఠకథలో ప్రధాన అంశం. ఈ ఇతివృత్తాల్లో కొన్ని చాలా పెద్దవిగా కొన్ని చాలా చిన్నవిగా కొన్ని మధ్యరకంగా ఉంటాయి. ఈ అట్ఠకథను ఆధారంగా చేసుకొనియే ఈ సంక్షిప్త స్వేచ్ఛానువాదం జరిగింది. ఈ సంక్షిప్త స్వేచ్ఛానువాదానికి 76 ఇతివృత్తాలను తీసుకొనడం జరిగింది. ఇరవైఏండ్ల క్రితం తొలిసారిగా ముద్రించినపుడు ఈ కథలు పాఠకులను బాగా ఆకట్టుకొన్నాయి. కనుక ఈ కథల్లో మార్పులు కూర్పులు ఏమీ చేయకుండా అలానే ఈ ముద్రణలోనూ ముద్రించడం జరిగింది. ఆ ముద్రణలో ఇచ్చిన సంస్కృతఛాయా శ్లోకాల స్థానంలో పాళీగాథలను ఉంచడం అనేది ఈ ముద్రణలో జరిగిన ముఖ్యమైన మార్పు. కొత్తగా పాదపీఠికలు చాలా ఇవ్వడం కూడా జరిగింది.

ధర్మదీపం ప్రచురణగా ఈ పుస్తకాన్ని మళ్ళీ ముద్రించి వెలువరించడం ద్వారా తెలుగు పాఠకులకు దీనిని అందుబాటులోకి తెచ్చిన శ్రీ చెన్నూరు ఆంజనేయరెడ్డి గారికి ధన్యవాదములు.

# విషయసూచిక *


| | | | |
|---|---|---|---|
| చక్షుపాలుడు | 1 | వనవాసి తిస్సుడు | 56 |
| కోసంబి భిక్షువులు | 4 | శ్రమణపండితుడు | 58 |
| మహాకాలుడు | 6 | లకుండక భద్దియుడు | 60 |
| సారిపుత్రుడు | 9 | బేలట్ఠసీసుడు | 62 |
| నందుడు | 11 | సారిపుత్రుని శిక్షణ | 64 |
| ఇద్దరు మిత్రులు | 15 | తంబదారికుడు | 66 |
| కుంభఘోషకుడు | 17 | అనర్థపృచ్ఛకుడు | 69 |
| ఇద్దరు భిక్షువులు | 19 | కిసాగౌతమి | 71 |
| నిగమవాసి తిస్సుడు | 21 | ఏకశాటికుడు | 73 |
| మేఘుడు | 23 | జాగ్రత్తలేని భిక్షువు | 76 |
| మాతికుని తల్లి | 27 | మహాధనుడు | 78 |
| అశాంతుడు | 32 | వేటగాడు కోకుడు | 80 |
| భాగినేయుడు | 34 | అహింసావ్రతుడు | 82 |
| విశాఖ | 37 | ఉపాసకురాండ్రు | 84 |
| ఆనందుని ప్రశ్న** | 43 | బహుబంధికుడు | 86 |
| ఆనందశ్రేష్ఠి | 46 | సంతతి సేనాని | 88 |
| ఉదాయి | 48 | ఉదానం | 91 |
| కర్షకుడు | 51 | మహాధనపుత్రుడు | 93 |
| గృహపతి చిత్తుడు | 53 | ఉపనందుడు | 95 |


---

* *ఈ కథలు ధమ్మపదంలో ఏ వర్గానికి చెందినవో ఇక్కడ విషయసూచికలో తెలుపలేదు. కానీ లోపల పుస్తకంలో ఆయా వర్గాల పేర్లు కూడా ముద్రించడం జరిగింది.*

** *మొదట ఆనందుని మీద మూడు రచనలు చేయడం జరిగింది. ఆ మూడింటిని ఈ పుస్తకంలో రెండుగా చేసుకొన్నందువల్ల ఒక చిక్కు వచ్చింది. "ఆనందుని ప్రశ్న" కథలో పుష్పవర్గం గాథలు, బుద్ధవర్గం గాథలు మిళితమయ్యాయి. గమనించగలరు.*

| | | | |
|---|---|---|---|
| ప్రధానియుడు | 97 | అజ్ఞాత బ్రాహ్మణుడు | 145 |
| కుమారకాశ్యపుని తల్లి | 99 | అసూయాపరుడు | 147 |
| ఆత్మదత్తుడు | 103 | సుభద్రుడు | 149 |
| శుద్ధోదనుడు | 105 | హస్తకుడు | 152 |
| సమ్యజ్ఞుడు | 107 | నానా భిక్షువులు | 154 |
| అంగులిమాలుడు | 109 | మార్గ జిజ్ఞాసువులు | 156 |
| బాలిక | 112 | దారి తప్పిన భిక్షువులు | 158 |
| కాలనాథుడు | 116 | వామన భద్దియుడు | 160 |
| ఏరకపత్రుడు | 119 | వగ్గుముదాతీర భిక్షువులు | 162 |
| అసంతుష్టుడు | 122 | పావేయ్యకం | 164 |
| సంబహుళ భిక్షువులు | 124 | ఆజీవక ఉపకుడు | 166 |
| నదీజలాల వివాదం | 126 | పృచ్ఛకశీలుడు | 168 |
| ప్రసేనజిత్ | 129 | బంధితులు | 170 |
| ఒక కర్షకుడు | 131 | పంచ భిక్షువులు | 172 |
| సేవకశ్రమణుడు | 133 | హంసఘాతకుడు | 175 |
| భిక్షుకుటుంబం | 136 | నంగలుడు | 178 |
| భూస్వామి | 138 | ఆనందుడు | 181 |
| అతుల ఉపాసకుడు | 141 | మహాప్రజాపతి గౌతమి | 184 |
| షడ్ వర్గీయ భిక్షువులు | 143 | ఆక్రోశక భారద్వాజులు | 186 |

## యమకవర్గం

# చక్షుపాలుడు

శ్రావస్తిలోని జేతవన విహారంలో ఒక సమయంలో బుద్ధభగవానుడు విడిది చేసియుండగా ఆయనకు నమస్కరించడానికి ఒక భిక్షువు సుదూరంలోని ఒక విహారం నుండి అక్కడికి వచ్చాడు. ఆయన పేరు చక్షుపాలుడు. ఒక రాత్రి ఆయన ధ్యాననిమగ్నచిత్తుడై తన కుటీరం ముందు ఇటు అటు పచార్లు చేస్తుండగా ఆయన పాదాల క్రింద కొన్ని కీటకాలు నలిగి చచ్చిపోయాయి. మరునాడు ప్రొద్దున తక్కిన భిక్షువులు ఆ చచ్చి పడియున్న కీటకాలను చూసి వాటి చావుకు చక్షుపాలుడే కారణమని భావించి ఆయన్ను ఏవగించుకొన్నారు. అంతటితో ఊరుకొనియుండక ఆ సంగతిని సమ్మాసంబుద్ధునికి తెలిపినారు.

"చక్షుపాలుడు కీటకాలను చంపుతుండగా మీరు చూశారా?" అని భగవానుడు వారిని ప్రశ్నించాడు. చూడలేదని వారు సమాధానమిచ్చారు. "అతని కాలిక్రింద అవి నలిగి చావడం మీరెలా చూడలేదో అతను కూడ అలాగే చూడలేదు. అంతేకాదు, అతను అర్హతుడు (ముక్తపురుషుడు). కనుక అతనికి వాటిని చంపాలనే ఉద్దేశం కలిగే అవకాశం బొత్తిగా లేదు. కనుక అతను నిర్దోషి" అన్నాడు. చక్షుపాలుడు అర్హత్వాన్ని సాధించిన జన్మలోనూ గ్రుడ్డివాడుగా ఉండిపోవడానికి కారణమేమిటని భిక్షువులు భగవానుణ్ణి ప్రశ్నించారు. దానికి సమాధానంగా సర్వజ్ఞుడైన బుద్ధుడు క్రింది వృత్తాంతాన్ని చెప్పాడు.

''ఒకానొక పూర్వజన్మలో చక్షుపాలుడు నేత్రవైద్యుడుగా ఉంటూ ఉద్దేశపూర్వకంగా ఒక స్త్రీకి అంధత్వాన్ని కలిగించాడు. ఆ స్త్రీ, చికిత్స కోరుతూ తన కన్నులు బాగైతే తానూ తన పిల్లలూ యావజ్జీవం అతని సేవకులుగా ఉంటామని వాగ్దానం చేసింది. చికిత్సవల్ల ఆమె కన్నులు నయమయ్యాయి. కానీ ఇక బానిసత్వంలోకి చొరబడవలసివస్తుందనే భయం వల్ల ఆమె వైద్యునితో తన కన్నులు నయం కావడానికి బదులు మరింత అధ్వానం అయ్యాయని అబద్ధం చెప్పింది. ఆమె అబద్ధం చెబుతున్నదనే సంగతిని కంటివైద్యుడు పసిగట్టి ఆగ్రహంతో ఆమెకు వేరే మందు ఇచ్చాడు. దాని ప్రభావంతో ఆమె పూర్తిగా

గ్రుడ్డిదైపోయింది. ఆ పాపఫలంగా అతను తరువాతి జన్మల్లో చాలసార్లు చూపులు లేనివాడుగా ఉండిపోయాడు. ఈ చివరి జన్మలో కూడ ఆ పాపఫలం వెన్నంటి వచ్చింది.” ఈ పూర్వజన్మ వృత్తాంతాన్ని వినిపించి భగవానుడు క్రింది గాథను పలికినాడు.

***మనోపుబ్బంగమా ధమ్మా మనోసేట్ఠా మనోమయా***
***మనసా చే పదుట్ఠేన భాసతి వా కరోతి వా***
***తతో నం దుక్ఖమన్వేతి చక్కంవ వహతో పదం*** ***1-1***

అన్నిటికి అగ్రగామి మనసే
మనసే సర్వం మనసే ముఖ్యం
చెడు మనస్సుతో పలికిన పలుకులు
చేసిన చేతలు చిరదుఃఖాలై
ఎద్దుల గిట్టల వెంబడి వచ్చే
బండిచక్రముల వలె వెన్నంటును

***(అనువాదం : గజ్జెల మల్లారెడ్డి)***

# కోసంబి భిక్షువులు

**ఒ**క వర్ష రుతువులో బుద్ధుడు కోసంబి విహారంలో ఉండదలచాడు. ఆ విహారంలో భిక్షువుల మధ్య వాదవివాద స్పర్థలున్నాయి. కొందరు 75 ధర్మాలను* (పంచేంద్రియ జ్ఞానాలకు మరియూ మనోవిజ్ఞానానికి తెలియబడేవి= knowables) ప్రతిపాదిస్తే మరికొందరు ఆ పట్టికలో చాలా వాటిని వట్టి వికల్పాలుగా (mental fabrications) కొట్టివేసి ఉన్నవి 43 ధర్మాలే అని వాదం చేసేవాళ్ళు. నిర్వాణం భావరూపమని ఒక వర్గం వాదిస్తే అది అభావరూపమని మరొక వర్గం ప్రతివాదం చేసేది. ఇలా చాలా విషయాల్లో వాదోపవాద భేదాలు పెట్టుకొని ఎడతెగని చర్చలతో వాదోపవాదాలతో స్పర్థలు పెంచుకొంటూ ఉండేవారు. తథాగతులవారి అభిప్రాయం సరిగ్గా తెలుసుకొన్నవాళ్ళమని ఎవరికి వారు భావించుకొనేవారు.

వీరి పోకడలను బుద్ధభగవానుడు గమనించి వాక్కలహాలు మాని సంసార బంధాలను త్రెంచుకొని దుఃఖం నుండి బైటపడే ప్రయత్నంలో మనస్సును పెట్టండని హితం చెప్పాడు. అయినా వాళ్ళ ధోరణిలో ఆశించినంత మార్పు రాలేదు. భగవానుడు మౌనంగా ఆ చోటు వదలిపెట్టి అరణ్యంలోని రక్షితవనానికి వర్షావాసం గడపడానికి వెళ్ళిపోయాడు.

---

* *చక్షుర్విజ్ఞానానికి వర్ణములు (colours), సంస్థానములు (shapes) అనే రెండు ధర్మాలు తెలుస్తాయి అని ఒక పక్షం (వైభాషికులు) చెబితే మరో పక్షం (సౌత్రాంతికులు) దాన్ని తప్పుబట్టుంది. కంటికి తెలిసేది కేవలం వర్ణములే. కన్ను ద్వారా అందిన సమాచారాన్ని ఆధారం చేసుకొని మనస్సు సంస్థానములను కల్పన చేస్తుంది (constructs) అని వీరి వాదన. ఇంకా ఇలా అంటారు: కంటికి సంస్థానములు తెలుస్తాయని చెబితే స్పర్శేంద్రియానికీ ఈ సంస్థానములు (గుండ్రం, చదరం, పొట్టి, పొడవు వగైరా) తెలుస్తాయని చెప్పవలసివస్తుంది. రెండు ఇంద్రియజ్ఞానాలకూ తెలియగల సాధారణధర్మం అంటూ ఏదీ లేదు. కంటికి వర్ణములు మాత్రమే, చెవికి శబ్దములు మాత్రమే, ముక్కుకు వాసనలు మాత్రమే, చర్మానికి స్పర్శలు మాత్రమే, నాలుకకు రుచులు మాత్రమే తెలుస్తాయి. కనుక సంస్థానం అనేది కల్పన (mental construction) క్రిందకు వస్తుంది.*

బుద్ధభగవానుడు కోసంబిని వదలిపెట్టి వెళ్ళిపోవడానికి కారణం భిక్షువుల మధ్య సిద్ధాంతపరమైన తగాదాలే అని తెలుసుకొన్న పౌరులు ఆ భిక్షువులకు ఆదరణ చూపడం, గౌరవించడం మానివేశారు. వాళ్ళను వెలివేసినంత పని చేశారు. ఈ పరిణామాలకు భీతిల్లి ఆ భిక్షువులందరూ ఆనందుణ్ణి ఆశ్రయించారు. వర్షావాసం అయ్యాక బుద్ధుడు జేతవనం చేరినప్పుడు ఆనందుడు ఆ భిక్షువులనందరినీ తథాగతుని ముందుకు తీసుకుపోయాడు. భిక్షువులు భగవానుని పాదపద్మాలకు ప్రణమిల్లి తాము ఇక మీదట వాదోప వాదాలు కట్టిపెట్టి సంసార బంధనాలు త్రెంచుకొనే ప్రయత్నంలోనే ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. అప్పుడు సుగతుడు క్రింది గాథను వారికి వినిపించాడు.

*పరే చ న విజానంతి మయమేత్థ యమామసే*
*యే చ తత్థ విజానంతి తతో సమ్మంతి మేధగా* ***1-6***

"తాము ఎప్పటికైనా మరణించవలసినవారమే" అనే వాస్తవాన్ని ప్రాజ్ఞులు కానివారు గుర్తించలేరు. "మరణం తప్పదు" అనే అవగాహన లేకపోవడం వల్ల వారు అనవసర విషయాల్లోకి దిగి ఘర్షణ పడుతుంటారు. ఎన్నటికైనా మరణించవలసినవారమే అన్న సత్యాన్ని గుర్తించి దాన్ని సదా మననం చేసుకొనే ప్రాజ్ఞులు ఘర్షణలకు దూరమై ఉపశమనసంపన్నులౌతారు.

# మహాకాలుడు

సేతబ్య నగరంలో బుద్ధభగవానుడు ధర్మోపన్యాసాలు చేస్తుండగా ఆయన బోధనలచే మిక్కిలి ప్రభావితుడై మహాకాలుడనే వర్తకుడు బుద్ధుని ఆశ్రయించి ప్రవజ్య తీసుకొన్నాడు. ఇది అతని సోదరుడు చూళకాలునికి నచ్చలేదు. సోదరుణ్ణి తిరిగి సంసారిగా చేయాలనుకొన్నాడు. అది నెరవేరాలంటే తాను కూడ అతనితోనే ఉండాలి. కనుక తాను కూడ ప్రవ్రజ్య తీసుకున్నాడు. వీరిద్దరూ అప్పటికి వివాహితులే.

పరమ వైరాగ్యంతో మహాకాలుడు భిక్షునియమాలను చక్కగా పాటిస్తూ బుద్ధుడు చెప్పిన అనిత్యచింతన మొదలగు సాధనల్లో చిత్తాన్ని నిలిపి అచిరకాలంలోనే అర్హత్వాన్ని పొందగలిగాడు.

కొంతకాలం తరువాత భగవానుడు తన ధర్మచక్ర ప్రవర్తన కార్యక్రమంలో భాగంగా మళ్ళీ సేతబ్య నగర పరిసరాలకు విజయం చేశాడు. అప్పుడు చూళకాలుని భార్యకు ఒక ఉపాయం తట్టింది. భగవానుణ్ణి శిష్యసమేతంగా భిక్షకు ఆహ్వానించింది. ఆ ఆహ్వానాన్ని భగవానుడు అంగీకరించాడు. భిక్ష ఏర్పాట్లు చేయడం తనకు కొత్త గనుక భిక్షువుగా ఉంటున్న తన భర్త చూళకాలుని సహాయాన్ని కోరింది. చూళకాలుడు సమ్మతించి ఆ ఏర్పాట్ల విషయంలో సహాయమందించడానికి ఆమెతో వెళ్ళాడు.

భిక్షకు వచ్చిన సాధువులు వెళ్ళిపోయాక చేయవలసిన కార్యక్రమం ఒకటుంది. దాన్ని అనుమోదనం అంటారు. దాన్ని చూళకాలునికి అప్పగించి భగవానుడు వెళ్ళిపోయేలా ఆమె జాగ్రత్తలు తీసుకుంది. బుద్ధభగవానుడు తన శిష్యులతో కలిసి వెళ్ళిపోయాక ఆమె చూళకాలుని పసుపు బట్టలను లాగివేసి మామూలు బట్టలను తొడిగించింది. ఇక అతను ఇంటిపట్టునే ఉండిపోయేలా చేసుకొన్నది.

ఈమె సాధించిన విజయం తను కూడా సాధించాలనుకొని మహాకాలుని భార్య మరొక రోజున తనవంతుగా భగవానుణ్ణి భిక్షకు ఆహ్వానించింది. మహాకాలుడు తాను ముందుగా రావలసిన అవసరం లేదనీ అనుమోదన కార్యక్రమం కావలస్తే చేస్తాననీ ఆమెకు చెప్పాడు.

భిక్ష అయ్యాక శిష్యసమేతంగా తథాగతుడు తాను విడిది చేసిన విహారానికి చేరుకున్నాడు. తథాగతులవారు మహాకాలుణ్ణి అనుమోదన కార్యక్రమ నిర్వహణకై అక్కడ వదలిరావడం తమకు రుచించలేదని భిక్షువులన్నారు. ఇలా చేసినందువల్ల ఇంతకు పూర్వం చూళకాలుడు మనకు కాకుండా పోయాడు. ఇప్పుడు మహాకాలుణ్ణి కూడ కోల్పోబోతున్నామని భిక్షువులన్నారు. భగవానుడు సమాధానంగా "అలా ఎన్నటికీ జరుగదు. ఇద్దరు సోదరులు ఒకే స్వభావం కలవారు కాదు. చూళకాలుడు విషయ లోలుడు, ఇంద్రియనిగ్రహం లేనివాడు, సోమరి. అతణ్ణి కోల్పోవడం వల్ల భిక్షుసంఘానికి వచ్చిన నష్టం లేదు. మహాకాలుడు దృఢచిత్తుడు, అధ్యాత్మిక బలసంపన్నుడు, శ్రద్ధావంతుడు. అతని విషయంలో మీరు బెంగపడవద్దు" అని క్రింది రెండు గాథలను పలికినాడు.

***సుభానుపస్సిం విహరంతం ఇంద్రియేసు అసంవుతం***
***భోజనమ్హి చామత్తఞ్ఞుం కుసీతం హీనవీరియం***
***తం వే పసహతి మారో రుక్ఖంవ దుబ్బలం 1-7***

దేహం మరియూ దేహ భాగాల పట్ల "ఎంత అందం! ఎంత సొబగు!" అని తలతిక్కచింతన చేసేవానిని, ఇంద్రియనిగ్రహం లేనివానిని, అతిభోజనుని, సోమరిని, శక్తిహీనుని మారుడు* (క్లేశమారుడు = రాగ ద్వేష మోహాదులు) సులభంగా జయించివేయును. దుర్బల వృక్షాన్ని పెనుగాలి తేలికగా పెకలించివేయునుగదా!

***అసుభానుపస్సిం విహరంతం ఇంద్రియేసు సుసంవుతం***
***భోజనమ్హి చ మత్తఞ్ఞుం సద్ధం ఆరద్ధవీరియం***
***తం వే నప్పసహతి మారో వాతో సేలంవ పబ్బతం 1-8***

---

** క్లేశమార, స్కంధమార, మృత్యుమార, దేవపుత్రమార అని మారునికి నాలుగు పేర్లు. మొదటి మూడు పేర్లు దేహంలోనే తిష్ఠవేసియున్న మారునికి పేర్లు. నాలుగవది కథల్లో, అవదానాల్లో (edifying stories) ప్రవేశించి కోణంగి చేష్టలు చేసి చివరికి పరాభవంతో వెనుదిరిగే సాకారరూపానికి పెట్టిన పేరు. భవరాగాన్ని (love of existence), కలిగిస్తూ ఏదో ఒక రూపంలో (mode) సాధకులను దారి తప్పిస్తూ ఉండడం అనేది మారలక్షణం.*

దేహం మరియూ దేహభాగాల పట్ల అశుభ చింతన (contemplation of loathsomeness) చేస్తూ వైరాగ్యాన్ని పెంచుకొంటున్నవానిని, ఇంద్రియములను చక్కగా అదుపులో పెట్టుకొన్నవానిని, శ్రద్ధావీర్యములు (ఉత్సాహం) కలవానిని, క్లేశమారుడు కదిలించలేడు. ఎంత పెద్దగాలి తాకినా పర్వతము కదులునా?

గాథా పఠనం పూర్తయ్యే సమయానికి సరిగ్గా మహాకాలుడు అక్కడికి వచ్చి చేరాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Dhammapadam+Kathalu**

* * *